ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద 2 వేల నాలుగు వందల కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాలను విడుదల చేశారు.
2. దేశీయ రక్షణ రంగ ఉత్పత్తి 46 వేల కోట్ల నుండి రికార్డు స్థాయిలో 1 లక్షా 78 వేల కోట్లకు పైగా పెరిగిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.
3. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా సాగే ప్రయాణానికి ప్రస్తుత విజయాలు పటిష్టమైన పునాదిని వేశాయని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ పేర్కొన్నారు.
4. దేశవ్యాప్తంగా ఐటీ రంగ వృద్ధిని వేగవంతం చేసేందుకు, STPI నెట్‌వర్క్‌ను టైర్-2 టైర్-3 నగరాలకు విస్తరించామని కేంద్ర సమాచార, సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

--------------------------

**REV EVE - PM - VBRY**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (PM-VBRY) కింద రెండు వేల నాలుగు వందల కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ... 21వ శతాబ్దంలో నైపుణ్యం కలిగిన, ప్రతిభను పెంపొందించే, ఆవిష్కరణలను ప్రోత్సహించే, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించే దేశాలకే అవకాశాలు సొంతమవుతాయని అన్నారు. భారత్ దీనికి ముందుండి నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉందని

పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ వృద్ధి, ఆవిష్కరణల రంగంలో దేశ యువత ముందంజలో ఉంటారని మోదీ అన్నారు.

**S/B – PM MODI**

పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (PM-VBRY) అనేది మొదటిసారి ఉద్యోగాల్లో చేరుతున్న వారికి సాధికారత కల్పించడం, యువతకు, పరిశ్రమలకు మధ్య ఒక వారధిని నిర్మించడం వంటిదని మోదీ చెప్పారు.

**NSD**

----------------------------

**Pm coal**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఒడిశాలోని ఝార్సుగూడ జిల్లాలోని లఖన్‌పూర్‌లో 25 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తారు. దేశంలో వాణిజ్య బొగ్గు నుండి అమోనియం నైట్రేట్ ఉత్పత్తి చేసే మొట్టమొదటి కేంద్రంగా ఈ ప్రాజెక్ట్ నిలుస్తుందని అని బొగ్గు మంత్రిత్వ శాఖ తెలియజేసింది. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ - BHEL కోల్ ఇండియా లిమిటెడ్- CILల సంయుక్త సంస్థ అయిన భారత్ కోల్ గ్యాసిఫికేషన్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ -BCGCL ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇది BHEL స్వదేశీంగా అభివృద్ధి చేసిన సాంకేతికతను ఉపయోగించి ఈ యూనిట్ రోజుకు 2 వేల టన్నుల అమోనియం నైట్రేట్‌ను ఉత్పత్తి చేస్తుంది.

**NSD**

----------------------------

**RAJNADH SINGH**

భారతదేశ దేశీయ రక్షణ రంగ ఉత్పత్తి 2014లో 46 వేల కోట్లు ఉండగా...గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 1 లక్షా 78 వేల కోట్లకు పైగా పెరిగిందని కేంద్ర రక్షణ శాఖ

మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన భారతీయ రక్షణ పరికరాలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ కారణంగా, 2014కు ముందు కేవలం 1000 కోట్లుగా ఉన్న రక్షణ ఎగుమతులు ఇప్పుడు దాదాపు 40 వేల కోట్లకు పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లోని అంబాజారిలో ఉన్న యంత్ర ఇండియా లిమిటెడ్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో 10,000 టన్నుల సామర్థ్యం గల అత్యాధునికమైన అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ ప్రెస'కు రాజ్ నాథ్ సింగ్ ఈరోజు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ... ప్రధాన రక్షణ పరికరాలు తరచుగా అందరి దృష్టిని ఆకర్షించినప్పటికీ, యుద్ధ ఆయుధాల సామర్థ్యాన్ని , పనితీరును మెరుగుపరచడంలో వాటిలో ఉపయోగించే చిన్న విడిభాగాలు కూడా అంతే కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

**S/B – RAJNADH SINGH**

ఈ కొత్త అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ ప్రెస్ ద్వారా తయారయ్యే విడిభాగాలు కేవలం రక్షణ పరికరాలకే కాకుండా, రైల్వే ఇస్రో ,డీఆర్‌డీఓ వంటి సంస్థలు ఉపయోగించే యంత్రాలలో కూడా వినియోగించవచ్చని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.... ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలు ప్రపంచం ముందు దేశ రక్షణ సామర్థ్యాలను చాటిచెప్పాయని, ఆపరేషన్ సింధూర్ ఇందుకు ఒక నిదర్శనమని అన్నారు.

**NSD**

----------------------------

## Defence hyderabad

హైదరాబాద్‌లోని బాపూ ఘాట్ సమీపంలో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్'ను అభివృద్ధి చేసేందుకు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ -MRDC కి రక్షణ శాఖ అనుమతినిచ్చింది. గోల్కొండలోని ఆర్టిలరీ సెంటర్‌లో ఉన్న రక్షణ శాఖ భూమిని దీని కోసం వినియోగించుకునేందుకు అనుమతి ఇచ్చినట్లు ఆ శాఖ తెలిపింది. హైదరాబాద్‌లోని బాపూ ఘాట్ వద్ద ప్రతిష్టాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులను చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వానికి

అనుమతి ఇచ్చినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

----------------------------

**NIRMALA SEETHARAMAN**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కె. సంగ్మా ,సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్‌లతో కలిసి, ఈరోజు మేఘాలయలోని రి-భోయ్ జిల్లాలో  భోయిరింబోంగ్‌లో ఈశాన్య ప్రాంతంలోనే అతిపెద్ద సేంద్రియ సుగంధ ద్రవ్యాల శుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. సుమారు 32 కోట్ల రూపాయల పెట్టుబడితో అభివృద్ధి చేసిన ఈ యూనిట్  అల్లం, పసుపు, నల్ల మిరియాలు మిరపకాయలతో సహా 10,000 మెట్రిక్ టన్నులకు పైగా సేంద్రియ సుగంధ ద్రవ్యాలను శుద్ధి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది.ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి మాట్లాడుతూ,.. 2024లో జీఐ ట్యాగ్ పొందిన లకడాంగ్ పసుపుతో సహా, నాణ్యమైన సేంద్రీయ ఉత్పత్తులలో మేఘాలయకున్న ప్రాముఖ్యతను ప్రస్తావించారు. ప్రపంచ మార్కెట్లలో రాష్ట్రంలోని అల్లం రకాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తెలియజేస్తూ.. ఈ శిద్ధి కర్మాగారం రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని గ్రామీణ జీవనోపాధిని పెంచుతుందని, వ్యవసాయ రంగానికి ఊతమిస్తుందని చెప్పారు.

**NSD**

----------------------------

**CM**

తెలంగాణ ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరానికి ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి దాదాపు 15 వేల మంది సంక్షేమ, ప్రభుత్వ

పాఠశాలల విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేశారు. దీంతో పాటు విద్యా సంస్థలను మాదక ద్రవ్యరహితంగా ఉంచాలని గవర్నర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... విద్య కోసం బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించామని, భవిష్యత్తు తరాల కోసం నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు.

**బైట్ ముఖ్యమంత్రి**

**DESK**

----------------------------------

**Gujarat viksit bharat**

గత పన్నెండేళ్లలో దేశం తన ఆలోచనా విధానంలో గొప్ప మార్పును చూసిందని, విశ్వాసం, అభివృద్ధి ప్రజా సంక్షేమం తో కూడిన సుపరిపాలన విధానం వైపు అడుగులు వేసిందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ పేర్కొన్నారు.

గాంధీనగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్ సంకల్ప సమ్మేళన్'లో ప్రసంగిస్తూ,... మంత్రి.. పేద వర్గాలకు కీలకమైన వనరులను నేరుగా అందించే బాధ్యతను ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పారు. రోడ్లు, రైల్వేలు,ఆప్టికల్ ఫైబర్ అనుసంధానం వంటి కీలక మౌలిక సదుపాయాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు విజయవంతంగా చేరాయని ఆయన తెలిపారు.

**S/B – BHUPENDRA YADAV**

2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా సాగే ప్రయాణానికి ప్రభుత్వ ప్రస్తుత విజయాలు పటిష్టమైన పునాదిని వేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ప్రపంచం నేడు ఆర్థిక సంక్షోభ సమయాన్ని ఎదుర్కొంటున్న సమయంలోభారత్ స్థిరమైన వృద్ధి రేటును కొనసాగిస్తోందని తెలియజేశారు.

**NSD**

----------------------------

**Vaishnav**

దేశవ్యాప్తంగా ఐటీ రంగ వృద్ధిని వేగవంతం చేసేందుకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా' -STPI నెట్‌వర్క్‌ను టైర్-2 టైర్-3 నగరాలకు విస్తరించారని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. పాట్నాలోని STPI కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.., కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో ఐటీ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై చర్చించామని తెలిపారు. ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి సూచనలు కూడా ఆహ్వానించినట్లు ఆయన చెప్పారు. బీహార్‌లో ఐటీ రంగ వృద్ధిని ప్రోత్సహించడంలో ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చేస్తున్న కృషిని కూడా వైష్ణవ్ అభినందించారు.

**NSD**

----------------------------

**Pm article**

యువతకు అపూర్వమైన అవకాశాలను కల్పించడమే వికసిత భారత్ ప్రధాన లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాల మంత్రి మన్సుఖ్ మాండవియా రాసిన ఒక వ్యాసాన్ని సోషల్ మీడియాలో ప్రధానమంత్రి పంచుకుంటూ... ప్రధాన మంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన' భారీ స్థాయిలో ఉద్యోగ కల్పనకు, పరివర్తనకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ పథకం యువతను దేశ నిర్మాణంలో చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దే సాధనంగా కూడా పనిచేస్తుందని చెప్పారు. 2013లో ఆర్థిక సంక్షోభన్ని ఎదుర్కొంటున్న దేశంగా ఉన్న భారత్... ఈనాడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని మాండవ్య తన వ్యాసంలో పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**NCW**
జాతీయ మహిళా కమిషన్ అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు సలహా జారీ చేసింది, కార్యాలయంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం, 2013 పోష్ చట్టం కింద సమగ్ర చర్యలను తక్షణమే సమర్థవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా పరిపాలనలు తక్షణ చర్య కోసం 18 సూచనలను ఈ అడ్వైజరీ సిఫార్సు చేస్తుందని కమిషన్ తెలిపింది. రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు,పోలీస్ డైరెక్టర్ జనరల్‌లకు ఈ అడ్వైజరిని పంపించినట్లు NCW తెలియజేస్తుంది. ఈ సందర్భంగా NCW ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ మాట్లాడుతూ...ప్రతి కార్యస్థలం భద్రత, గౌరవం సమాన అవకాశాలు ఉండే ప్రదేశంగా ఉండాలని అన్నారు. POSH చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదని, మహిళా సాధికారతకు సమిష్టి బాధ్యత అని అన్నారు.

**NSD**

-----------------------------

**IMD weather**
దేశంలోని బీహార్, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్ , పశ్చిమ బెంగాల్ ఉప హిమాలయ ప్రాంతంలో రేపటి వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిత్, ముజఫరాబాద్ ఉత్తరాఖండ్ ప్రాంతాలలో అక్కడక్కడా వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని IMD పేర్కొంది. మహారాష్ట్ర, మరాఠ్వాడా, తెలంగాణ విదర్భ ప్రాంతాలలో రేపటి వరకు, అలాగే ఉత్తర ప్రదేశ్‌లో ఈ నెల 24వ తేదీ వరకు వేడిగాలులు వీచే పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు, ఒడిశా, కొంకణ్, గోవా, ఆంధ్రప్రదేశ్ తిరప్రాంతం, యానాం రాయలసీమ ప్రాంతాలలో రేపటి వరకు వేడి వాతావరణం నెలకొంటుందని IMD అంచనా వేసింది. ఈ నెల 23వ తేదీ వరకు

మత్స్యకారులు బంగాళాఖాతం, అరేబియా సముద్రంలోకి వెళ్లవద్దని కూడా వాతావరణ శాఖ సూచించింది.

**NSD**

**----------------------------**

**Pm two nation visit**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల పర్యటనను విజయవంతంగా ముగించుకుని న్యూ ఢిల్లీకి తిరిగి వచ్చారు. ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి ఎవియాన్‌లో జరిగిన జీ7 సదస్సుకు హాజరయ్యారు. జీ7 సదస్సు సందర్భంగా మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌లతో పాటు పలువురితో ద్వైపాక్షిక చర్చలలో పాల్గొన్నారు. అంతకుముందు, మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి ఫ్రాన్స్‌లోని నైస్‌లో 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని సంయుక్తంగా ప్రారంభించారు.

**NSD**

**----------------------------**

**TAPAN DP-I 19.06.2026**

**REV EVE - PM - VBRY**

**Prime Minister Narendra Modi today disbursed incentives worth two thousand 4 hundred crore rupees under the Pradhan Mantri Viksit Bharat Rozgar Yojana (PM-VBRY) at a function New Delhi**. This disbursal marks a significant milestone in the implementation of the PM-VBRY which is the government's flagship employment-linked incentive scheme aimed at accelerating job creation, enhancing employability and expanding social security coverage across sectors. The incentive has supported the creation of 15 lakh employment opportunities across the country. **Speaking on the occasion, the Prime Minister**

**said in the 21st century, opportunities will belong to nations that nurture skilled talent, foster innovation and uphold the highest standards of quality. He said India is set to lead from the front. Mr Modi said India's youth will be at the forefront of driving global growth, innovation and entrepreneurship in the years to come.**

**(S/B PM-YOUTH)**

**Mr Modi said the PM Viksit Bharat Rozgar Yojana is about empowering first-time employees and building a bridge between youth and industry. He said the aspirations, skills and potential of India's youth shape the path to a Viksit Bharat. He highlighted that under the scheme, around 70 lakh jobs have been created so far. He added that around 20 lakh young people have already completed six months in their new jobs, and out of these, 10 lakh have received incentives as beneficiaries of the scheme. The Prime Minister said that around 2,000 crore rupees have been directly credited to their accounts.**

**(S/B PM-AMOUNT CREDIT)**

Under the scheme, first-time employees are eligible for an incentive of up to 15,000 rupees, providing crucial support as they enter the workforce. Employers generating additional employment are eligible for incentives of up to 3,000 per month per additional employee, thereby encouraging sustained job creation.

Earlier before the disbursal of incentives, the Prime Minister interacted with some of the youth at the Vigyan Bhawan.

Speaking on the occasion, Union Minister for Labour and Employment Dar Mansukh Mandaviya said that the Modi government has implemented the four important labour Codes for the welfare and interest of the workers.

**Bishal/Ph/Anand/Suparna/1838HRS**

**TRIPTI : PAWAN DP-I**
**19.06.2026**

**ASHWINI VAISHNAW - BIHAR**

Union Electronics and Information Technology Minister Ashwini Vaishnaw has said that Prime Minister Narendra Modi expanded the

network of Software Technology Parks of India (STPI) to Tier-2 and Tier-3 cities to accelerate the growth of the IT sector across the country.

Speaking during a visit to STPI Patna in Patna, the Minister said that discussions were held on the development of the state's IT ecosystem through cooperation between the Central and State Governments. He added that suggestions were also invited from entrepreneurs and startup enthusiasts to further strengthen the sector.Mr. Vaishnaw also appreciated the efforts of Chief Minister Samrat Choudhary in promoting the growth of the IT sector in Bihar. He expressed confidence that continued collaboration among government agencies, industry stakeholders, and startups would help create new opportunities for innovation, investment, and employment in the state. Mr. Vaishnaw is on a day long visit to Bihar today, during which he will inaugurate various initiatives and programmes.

<><><> **DR SAVITA PAREEK/PATNA/MAIL/1336**

**TRIPTI DP-I 19.06.2026**

**IMD WEATHER- DAY**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Sub Himalayan West Bengal, Bihar, Tamil Nadu, Puducherry, Karaikal and North eastern parts of the country till tomorrow. IMD has also predicted thunderstorms accompanied by hailstorms at places over Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh Gilgit, Muzaffarabad and Uttarakhand today. The Met department said that heat wave conditions are very likely to prevail over Madhya Maharashtra, Marathawada, Telangana and Vidarbha till tomorrow and Uttar Pradesh till 24th of this month. Meanwhile, Odisha, Konkan, Goa, Coastal Andhra Pradesh, Yanam and Rayalaseema are expected to experience hot and humid weather conditions till tomorrow. The Weather Agency has also advised fishermen not to venture into Bay of Bengal, Arabian Sea and adjoining sea areas till 23rd of this month.

**<><>SAUMYA/PRIYA/1340**

**TRIPTI DP-I 19.06.2026**

**REV. PM-COAL PROJECT ODISHA (take suitably with PM -ODISHA WB VISIT** Prime Minister Narendra Modi will lay the foundation stone of a coal gasification project worth over **25 thousand crore rupees** at Lakhanpur in Jharsuguda district of Odisha tomorrow. Ministry of Coal informed that the project marks a historic milestone as India's first commercial-scale coal-to-ammonium nitrate facility. The project is being developed by Bharat Coal Gasification and Chemicals Limited (BCGCL), a joint venture of Bharat Heavy Electricals Limited (BHEL) and Coal India Limited (CIL). It will produce 2 thousand tonnes per day of ammonium nitrate using indigenously developed coal gasification technology by BHEL.The Ministry added that Coal gasification is emerging as a key pillar of India's strategy to strengthen energy security, reduce dependence on imported critical feedstocks, promote value addition to domestic coal resources and support the development of downstream industries.

**<><>PRIYA/1412**

**TAPAN: PAWAN EP-I 19.06.2026**

**GUJARAT - VIKSIT BHARAT SANKALP SAMMELAN**

Union Environment Minister Bhupendra Yadav today stated that the country has witnessed a profound transformation in its mindset over the last twelve years, shifting toward a governance model defined by trust, development, and public welfare. Addressing the 'Viksit Bharat Sankalp Sammelan' organized in Gandhinagar to celebrate the successful tenure of Prime Minister Narendra Modi, the Union Minister emphasized that the government has accomplished the massive task of delivering critical resources directly to the poorest of the poor. He said essential infrastructure including roads, railways, and optical fiber connectivity has successfully reached the marginalized sections of society.

**BYTE - BHUPENDRA YADAV**

He added the achievements of the government today has laid a rock-solid foundation for the journey toward a 'Viksit Bharat' by 2047. Speaking on the occasion, Minister of State Harsh Sanghavi highlighted that India has now emerged as the world's fourth-largest economy, and maintained a resilient growth rate even amidst a global economic slowdown.

**APARNA DESAI-KHUNT/AHMEDABAD/MAIL/1503**

**TRIPTI** **DP-I**

**19.06.2026**

**PM- TWO NATION VISIT**

Prime Minister Narendra Modi has concluded his successful two nation visit to France and Slovakia. During his visit to France, the Prime Minister attended the G7 summit, in Evian. He also participated in bilateral talks with United States President Donald Trump, German Chancellor Friedric Merz, British Prime Minister Keir Starmer and President of United Arab Emirates Sheikh Mohamed bin Zayed Al Nahyan, among others on the sidelines of the G7 summit. Earlier, Mr. Modi, along with French President Emmanuel Macron, jointly inaugurated the 'Bharat Innovates' event in Nice, France, which brought together leading startups, innovators, and venture capital funds from India, France, and other countries.

During his visit to Slovakia, Mr Modi met with the President of the Slovak Republic, Peter Pellegrini at the Presidential Palace in Bratislava. In a special ceremony, the Slovak President also conferred upon Prime Minister Narendra Modi, Slovakia’s highest State honour, The Order of the White Double Cross, First Class.

**ANAND/VISHNU/1331**